www.vishalabharati.com
epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్
03 సెప్టెంబర్ 2023

# విశాల భారతి
GREATER HYDERABAD
తెలుగు దినపత్రిక



## కార్యకర్తల మధ్య నందికంటి శ్రీధర్ జన్మదినం

5



## మేమంతా నీలం ముదిరాజ్ వెంటే..

- ముదిరాజ్ ల ఆత్మగౌరవం కోసమే మా పోరాటం .
- చట్టసభల్లో ప్రాతినిధ్యం కోసం కేసీఆర్ తో యుద్ధం.
- కమ్యూనిటీ హాళ్లు కాదు.. ముదిరాజులకు కావాల్సింది న్యాయం.

2



## 60 లక్షలున్నా.. ఒక్కరికీ ఇవ్వరా..?

- బీఆర్ఎస్ పై మండి పడుతున్న ముదిరాజులు
- నీలం మధుకు టిక్కెట్ ఇవ్వాలని హత్నూరలో ధర్నా, ర్యాలీ

2



## పేదవాడి గుండె చప్పుడు వైఎస్ఆర్

సుధీర్ఘ పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను తెలుసుకుని ఆ కష్టాలనే సంక్షేమ పథకాలుగా రూపుదిద్ది ఎంతోమంది అభిమానాన్ని సంపాదించుకుని వైఎస్ఆర్ ప్రజలకు గుండె చప్పుడు అయ్యారని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు.

2



# ఆ చెట్టు అందం వెనుక విషం దాగుందా?

## ఒకప్పుడు ప్రపంచం మెచ్చిన చెట్టు

### నేడు మనుషులకూ,పక్షులకు ప్రాణాంతకంగా మారింది

### కోనో కార్పస్ చెట్లతో తస్మాత్ జాగ్రత్త అంటున్న శాస్త్రవేత్తలు

**షాద్ నగర్-విశాలభారతి:** వృక్షాలు అందరికి ఆక్సిజన్ అందిస్తూ ఆయుష్షును పెంచుతాయి. పర్యావరణ పరిరక్షణ,వాతావరణ సమతుల్యతలో వృక్షాల పాత్ర వెలకట్టలేనిది. అలాంటిది పక్షులు వాలని, పశువులు తినని వృక్షం ఉందంటే, ఆ చెట్టు అందం వెనుక విషం దాగుందంటే నమ్ముతారా? కాని నమ్మక తప్పని పరిస్థితి. అదే కోనో కార్పస్ మొక్కలు అందంగా కనిపిస్తాయనుకున్నారు. కంటికి ఇంపుగా ఉంటాయనుకున్నారు. విదేశాలలో వీటిని చూసి మనసు పారేసుకున్నారు. చక్కగా దిగుమతి చేసుకుని ఊరూరా నాటించారు. అవి ఎదుగుతున్న క్రమంలో అసలు నిజం తెలిసింది. ఆ అందం వెనుక విషం దాగుందని. మనిషి మనుగడకు అది ప్రాణాంతకం అని. ఈ చెట్టు మీద కనీసం పక్షి కూడా వాలదని, అనేక వ్యాధులకు అది కారకం అవుతుందని నిపుణులు కూడా హెచ్చరించారు. అప్పటికే ఈ మొక్క ఊరూరా విస్తరించింది.
పర్యావరణ రక్షణలో, వాతావరణాన్ని సమతుల్యంగా ఉంచడంలో వృక్షాలు ముఖ్య పాత్ర పోషిస్తాయి. అందుకే. వృక్షాలను మనం కాపాడితే అవి తిరిగి మనకు ఆక్సిజన్ అందజేసి కాపాడుతాయని అంటారు. ఈతరుణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యేటా హరితహారం కార్యక్రమాన్ని చేపట్టి పెద్దఎత్తున మొక్కలను నాటిస్తున్నది. ఇలా ఎదుగుతున్న వాటిలో పక్షులు వాలని చెట్లు కూడా ఉన్నాయంటే నమ్ముతారా? నమ్మి తీరాల్సిందే అంటున్నారు నిపుణులు. హరితహారం కింద నాటిన మొక్కలలో అధికమొత్తంలో కోనో కార్పస్ మొక్కలు నాటారు. అందంగా కనిపిస్తాయని వీటిని ఎన్నుకున్నారు. విదేశాలలో వీటిని ఎక్కువగా నాటుతారు. ఇపుడు మన దేశంలోనూ ఎక్కడ చూసినా కోనో కార్పస్ మొక్కలే కనిపిస్తున్నాయి. దుబాయ్ లాంటి అరబ్ దేశాలలో, అమెరికాలోనూ, ఆఫ్రికా ఖండంలోని

..మిగతా | 2 | లో



## రూ.9 వేల కోట్లతో 'లక్ష' డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించాం

2

- డబుల్ ఇంజిన్ సర్కార్ రాష్ట్రాల్లో 'ట్రబుల్ ' ఉంది..'డబుల్ ' ఇండ్లు లేవు
- బిఆర్ఎస్ మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం
- ఆసియా ఖండంలోనే అతి పెద్ద 'కొల్లూరు' గేటెడ్ కమ్యూనిటీ
- పేదల కలను నిజం చేసిన నికార్సైన నేత సీఎం కేసిఆర్
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు

## సంధ్యా టెక్నో 1లో పెట్టుబడులు పెట్టి మేము తీవ్రంగా నష్టపోయాం

-మలికిరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి



**శేరిలింగంపల్లి విశాల భారతి :** సంధ్యా టెక్నో 1లో పెట్టుబడులు పెట్టి తాము తీవ్రంగా నష్టపోయిన బాధితులమేనని,మేము ఎవరిని బెదిరించి ఇక్కడి నుండి వెల్లగొట్టలేదని స్పష్టం చేశారు మలికిరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి. శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో

..మిగతా | 5 | లో

# ఆ చెట్టు అందం వెనుక విషం దాగుందా?

**మొదటిపేజీ తరువాయి**

కొన్ని దేశాలలో బాగా ప్రాచుర్యం పొందిన ఈ మొక్కను కొన్నేళ్ల క్రితం దేశంలోని పురపాలికలు దిగుమతి చేసుకున్నాయి. కొమ్మను తుంచి మట్టిలో నాటితో చాలు ఈ మొక్క బతికేస్తుంది. అలా తక్కువ సమయంలో కోనో కార్పస్ జాతి మొక్క దేశం మొత్తం విస్తరించింది. సరిగ్గా అదే సమయానికి విదేశాలలో దీనిపై ఆందోళన మొదలైంది.



**విదేశాలలో ఇప్పటికే నిషేధం.**

కోనో కార్పస్ మొక్క పుష్పాల నుంచి వెలువడే పుప్పొడితో అలర్జీ కలుగుతుందని, శ్వాసకోశ వ్యాధులు, ఆస్తమా సమస్యలు వస్తున్నాయని శాస్త్రవేత్తల పరిశోధనలలో తేలింది. వీటి వేర్లు భూమిలో లోతుకంటూ పాతుకుపోతూ మధ్యలో అడ్డు వచ్చే కమ్యూనికేషన్ కేబుళ్లు, డ్రెయినేజీ, తాగునీటి వ్యవ స్థలను ధ్వంసం చేస్తున్నాయని గుర్తించారు. దీంతో పాకిస్తాన్ ఇరాన్ వంటి దేశాలు ఈ మొక్కను నిషేధించాలని నిర్ణయించాయి. ఈ మొక్కతో కీటకాలకు, పక్షులకు ఎలాంటి ఉపయోగం లేదని, వీటిపై పక్షులు కూడా గూళ్లు కట్టవని పర్యావరణ వేత్తలు చెబుతున్నారు. భారత్, పాకిస్తాన్, అరబ్ తో పాటు మధ్యప్రాచ్య దేశాలలో వీటిని విస్తృతంగా పెంచారు. ఆ తర్వాత అసలు విషయం తెలుసుకుని అక్కడి ప్రభుత్వాలు వీటి మీద నిషేధం విధించాయి. ఈ మొక్కలను పెంచవద్దని తెలంగాణ ప్రభుత్వం కూడా ఆదేశాలు జారీచేసింది. ఈ మొక్కతో కలుగుతున్న దుష్పరిణామాలను మన ప్రభుత్వం కూడా గుర్తించింది. నర్సరీలలో వీటిని పెంచవద్దని, హరితహారంలో నాటొద్దని మొక్కలను వెంటనే నిషేధించాలని పర్యావరణవేత్తలు డిమాండ్ చేస్తున్నారు. ఈ చెట్టుకు పండిన పండ్లు, పుష్పాలు తినేందుకు కూడా పనికిరావు. కనీసం పక్షులు గూడు కట్టుకునేందుకు కూడా ఈ చెట్టు పనికి రాదు. అందం, ఆకర్షణ తప్ప ఎలాంటి ఉపయోగాలూ లేవు. భూగర్భ జలాలను ఎక్కువగా పీల్చుకుంటుంది. ఏ రకంగా చూసినా మానవ మనుగడకు ఈ చెట్టు అత్యంత ప్రమాదకరమే. అందుకే దీనిని తక్షణం నిషేధించి, నాటిన వాటిని వెంటనే తొలగించాలని శాస్త్రవేత్తలు, పర్యావరణ ప్రేమికులు డిమాండ్ చేస్తున్నారు.

# మేమంతా నీలం ముదిరాజ్ వెంటే..

- **ముదిరాజ్ బిడ్డ ఎమ్మెల్యే అయితేనే మన కలలు సాకారం**
- **నీలం మధుకు అసెంబ్లీకి పంపించి తీరుతాం**
- **మీడియా సమావేశంలో జిన్నారం మండలం ముదిరాజ్ లు**

**పటాన్ చెరువిశాలభారతి :** మేమందరం నీలం మధు ముదిరాజ్ వెంటే ఉన్నామని జిన్నారం మండల ముదిరాజ్ సంఘం నాయకులు స్పష్టం చేశారు. శనివారం జిన్నారం మండల ముదిరాజ్ నాయకులు విలేకరులతో మాట్లాడారు. జిన్నారం మండలానికి చెందిన పలువురు ముదిరాజ్ సర్పంచులు బీఆర్ఎస్ పార్టీ, స్థానిక ఎమ్మెల్యేకు అనుకూలంగా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలోని 60 లక్షల మంది ముదిరాజులను మోసం చేశారని మండిపడ్డారు. ఒక్క ముదిరాజ్ కు కూడా సీటు ఇవ్వకుండా టిఆర్ఎస్ పార్టీ ముదిరాజులను అవమానించిందని ఆరోపించారు. తాము ఎవరికి వ్యతిరేకం కాదని, ముదిరాజ్ బిడ్డలకు న్యాయం కోసమే పోరాడుతున్నామన్నారు. చట్ట సభల్లో జాతి బిడ్డలకు సరైన ప్రాతినిధ్యం దొరికినప్పుడే ముదిరాజ్ వర్గం భవిష్యత్తు బాగుంటుందని ముదిరాజ్ సంఘాల నాయకులు అభిప్రాయపడ్డారు. 60 లక్షల జనాభా కలిగి రాష్ట్ర భవిష్యత్తును మార్చగల సత్తా ఉన్న ముదిరాజ్ సామాజిక వర్గాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ విస్మరిస్తూ ఒక్క అసెంబ్లీ సీటు కేటాయించక పోవడాన్ని తప్పుబట్టారు. ముదిరాజ్ లలో వస్తున్న ఐక్యతను చూసి తట్టుకోలేక కొందరు కావాలని కుట్రలు చేస్తూ మన వేళ్ళతో మన కంటిని పొడవాలని చూస్తున్నారని చెప్పారు. ఈ కుట్రల నుంచి మనల్ని మనం కాపాడుకొని ముందుకు కదిలినప్పుడే మనకు సామాజిక న్యాయం జరగడంతో పాటు మన బిడ్డలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం పెరుగుతుందని తెలిపారు. మన ఎదుగుదలను ఓర్వలేని కొందరు కుట్రలతో ముదిరాజ్ సంఘాలకు భవనాలు నిర్మించారని చెప్పడంతో పాటు చేపలను రవాణా చేయడానికి వాహనాలు మంజూరు చేశామని ప్రకటనలు ఇప్పిస్తున్నారని, మనకు కావాల్సింది కమ్యూనిటీ భవనాలు కాదు మన బిడ్డల బంగారు భవిష్యత్తు ముఖ్యమన్నారు. తాము కేవలం నీలం మధు ముదిరాజ్ కోసం మాత్రమే సీటు అడగడం లేదని ఆయనతో పాటు రాష్ట్రవ్యాప్తంగా మరొక నాలుగు సీట్లు ముదిరాజ్ సామాజిక వర్గానికి కేటాయించాలని తమ డిమాండ్ అని వెల్లడించారు. ఇప్పటికైనా ఈ కుట్ర రాజకీయాలను గమనించి మన జాతి గౌరవాన్ని పెంపొందించడానికి, మన జాతి బిడ్డలు అసెంబ్లీలో మన గొంతుకగా మారడానికి ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. నీలం మధుకు ఎట్టి పరిస్థితుల్లో అసెంబ్లీకి పంపి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్లు సుంకర బోయిన మహేష్,గ్యారెల శ్రీనివాస్, జిన్నారం మండల ముదిరాజ్ అధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి వీర్నాల సత్యనారాయణ, గ్రామ అధ్యక్షులు చిరుమణి సురేష్, మస్కురి వెంకటేశ్, శ్రీశైలం, భాస్కర్, అశోక్, గణేష్, బిక్షపతి, మధుసూధన్, మహేష్, రాము, తదితరులు పాల్గొన్నారు.





# రూ.9 వేల కోట్లతో 'లక్ష' డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించాం

**పటాన్ చెరు-విశాలభారతి:**

9 వేల కోట్ల రూపాయల ఖర్చుతో హైదరాబాదులో ఒక లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వానిదని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. ఒక్క రోజు 11, 700 ఇండ్లను అర్హులైన పేదలకు అందించామని, ఇది ప్రారంభం మాత్రమేనని ప్రతి నెల ఇండ్లను అందజేస్తామని మంత్రి తెలిపారు.



శనివారం పటాన్ చెరు నియోజకవర్గం కొల్లూరులో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లలో మొదటి విడతగా 3500 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంత్రి ప్రారంభించి, లబ్ధిదారులకు పట్టా సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ బిఆర్ఎస్ మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని అన్నారు. ఒకప్పుడు డబ్బులు ఉన్నవారే తెల్లాపూర్, అమీన్ పూర్ ప్రాంతాలలో ఉంటారన్న భావన ఉండేదని, ఇప్పుడు అదే ఏరియాలో ముఖ్యమంత్రి కేసీఆర్ పేదలకు ఆత్మగౌరవ భవనాలను నిర్మించి ఇచ్చారన్నారు. పేదల కలను నిజం చేసిన నిఖార్సైన నాయకుడు కేసీఆర్ అని చెప్పారు. కొల్లూరులో సుమారు 60 లక్షల విలువ గల డబుల్ బెడ్ రూమ్ ఇల్లు లబ్ధిదారులకు అందిస్తున్నామన్నారు.

ఎలాంటి రెకమండేషన్, ఒక్క పైసా ఖర్చు లేకుండా, అప్పూ, మిత్తీ, లోను లేకుండా ప్రభుత్వమే లక్షల ఖర్చుతో ఉచితంగా పేదలకు అన్ని సౌకర్యాలతో ఇల్లు కట్టి ఇస్తుందని తెలిపారు. హైదరాబాదులో నిర్మించిన టు బిహెచ్ కే ఆసియా ఖండంలోనే అతిపెద్ద గేటెడ్ కమ్యూనిటీ అని పేర్కొన్నారు. నేడు అద్భుతమైన ఇళ్ళు కట్టామని, అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. బిజేపి పాలిత డబుల్ ఇంజన్ సర్కార్ రాష్ట్రాల్లో పేదలకు ట్రబుల్ తప్ప డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లేవని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని మతాలకు గౌరవిస్తుందని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయం కట్టిన చోట రేషన్ షాప్, ప్రభుత్వాసుపత్రిని, అంగన్వాడి కేంద్రాన్ని త్వరలో మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఆర్టీసీ అధికారులకు ఆదేశాలిచ్చి ఆర్టీసీ బస్సులను వేస్తామన్నారు. అదే విధంగా మసీదు, చర్చి, దేవాలయాన్ని నిర్మిస్తామని చెప్పారు. పేదల కలలను నిజం చేస్తూ, సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరువ చేస్తున్న కెసిఆర్ ప్రభుత్వాన్ని మళ్లీ దీవించాలని మంత్రి కోరారు. అనంతరం ఖైరతాబాద్, నాంపల్లి, జూబ్లీహిల్స్, కార్వాన్, శేరిలింగంపల్లి, పటాన్ చెరు, గోషామహల్ నియోజకవర్గాల లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఒక్కొక్క నియోజకవర్గంలో 500 మంది లబ్ధిదారులకు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ మంజు శ్రీ జైపాల్ రెడ్డి, పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, గ్రేటర్ పరిధిలోని ఎమ్మెల్యేలు దానం నాగేందర్, అరికెపూడి గాంధీ, గోపీనాథ్, రాజా సింగ్, కౌసర్ మోహియుద్దీన్, మేరాజ్, మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కే. సత్యనారాయణ, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ శరత్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మున్సిపల్ చైర్ పర్సన్లు, కార్పొరేటర్లు, జిహెచ్ఎంసి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు

# పేదవాడి గుండె చప్పుడు వైఎస్ఆర్

**టీపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్.**

**షాద్ నగర్విశాలభారతి:** సుధీర్ఘ పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను తెలుసుకుని ఆ కష్టాలనే సంక్షేమ పథకాలుగా రూపుదిద్ది ఎంతోమంది అభిమానాన్ని సంపాదించుకుని వైఎస్ఆర్ ప్రజలకు గుండె చప్పుడు అయ్యారని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం షాద్నగర్ ముఖ్య కూడలిలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైఎస్ఆర్ ప్రవేశపెట్టిన పథకాలు ఇప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని,సంక్షేమానికి నిలువెత్తు రూపం వైఎస్ఆర్ అని అన్నారు. పథకాల విషయానికి వస్తే ఆరోగ్య శ్రీ నుంచి 108 వరకు ఫీజ్ రీయింబర్స్మెంట్ నుంచి రుణమాఫీ వరకు ఇలా చెప్పుకుంటే పోతే చాలా పథకాలే ఉన్నాయి. ఆ మహానాయకుడు భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన ప్రవేశపెట్టిన పథకాలు మాత్రం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని ఎన్నో రాష్ట్రాలకు ఆదర్శమయ్యాయని ఆయన అన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వై. యాదయ్యయాదవ్, కాంగ్రెస్ నాయకులు బాబర్ ఖాన్, కొంకళ్ళ చెన్నయ్య, చల్లా శ్రీకాంత్ రెడ్డి,బాలరాజు గౌడ్,గూడ వీరేశం, రఘు, పురుషోత్తం రెడ్డి,సీతారాం, గంగనమోని సత్తయ్య,అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# 60 లక్షలున్నాం..ఒక్కరికీ ఇవ్వరా..?

**పటాన్ చెరు(నర్సాపూర్)విశాలభారతి :** రాష్ట్రంలో 60 లక్షలు ఉన్న ముదిరాజులకు ఒక్క సీటు ఇవ్వారా అని హత్నూర మండల ముదిరాజ్ సంఘం నాయకులు మండిపడ్డారు. ముదిరాజ్ లకు న్యాయం చేయాలని కోరుతూ నర్సాపూర్ నియోజకవర్గం హత్నూర మండలం దౌల్తాబాద్ చౌరస్తాలో శనివారం ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. 60 లక్షల ముదిరాజులకు ఒక సీట్ ఇవ్వకుండా అవమానించిన సిఎం కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని ఆరు లక్షల జనాభాలో నీలం మధు ముదిరాజ్ బలమైన నాయకుడని, పటాన్ చెరు టిక్కెట్ విషయంలో పార్టీ అధిష్టానం పునరాలోచించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ ముదిరాజ్ సంఘం ఇంచార్జీ దియంబర్, సర్పంచులు, మాజీ సర్పంచులు, మత్స్య అధ్యక్షులు, ముదిరాజ్ సంగం అధ్యక్షులు ఎన్ఎంఆర్ యువసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
03
ఆదివారం,
03 సెప్టెంబర్ 2023
హైదరాబాద్





# ఆలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
- **పెద్ద కంజర్లలో బీరప్ప గుడి, మల్లన్న గుడి నిర్మాణాలకు రూ. 10 లక్షల విరాళం**

**పటాన్ చెరువిశాలభారతి**
పటాన్ చెరు నియోజకవర్గంలో కులం, మతం, ప్రాంతం తేడా లేకుండా అన్ని మతాల ప్రార్థన స్థలాల నిర్మాణాలకు, అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్ చెరు మండలం పెద్దకంజర్ల గ్రామంలో శనివారం నూతనంగా నిర్మించతలబెట్టిన మల్లన్న స్వామి దేవాలయం, బీరప్ప స్వామి దేవాలయం భూమి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ఆలయాల నిర్మాణాలకు మొదటి విడతగా 10 లక్షల రూపాయల విరాళం అందించారు. ఆలయాల పూర్తి నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. పటాన్ చెరు నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు సొంత నిధులతో 180 కి పైగా దేవాలయాలు, 100కు పైగా మసీదులు, చర్చలు నిర్మించామని తెలిపారు. ఒగ్గు కళాకారులు, డప్పు వాయిద్యాలు, బోనాలతో జిఎంఆర్ కు గ్రామస్తులు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని తెలంగాణ తల్లి విగ్రహం, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ సర్పంచ్ రాజ్ కుమార్, ఎంపీటీసీ వెంకట్ రెడ్డి, చిన్నకంజర్ల సర్పంచ్ నారాయణరెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, ఉప సర్పంచ్ హరిశంకర్ గౌడ్, గోపాల్ రెడ్డి, గ్రామ ప్రజాప్రతినిధులు, పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలతో పేదలకు అండగా కేసీఆర్ ప్రభుత్వం



- **ధనవంతులు నివసించే చోట పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు**
- **రాష్ట్ర మంత్రి పట్నం మహేందర్ రెడ్డి**
- **రాజేందర్ నగర్ నియోజకవర్గం 500 మంది లబ్ధిదారులకు 'డబుల్' ఇండ్లు పంపిణీ**

**పటాన్ చెరువిశాలభారతి:** సంక్షేమ పథకాలతో కేసీఆర్ ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తోందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల, గనులు భూగర్భ వనరుల శాఖ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. ధనవంతులు నివసించే చోట పేదలకు ముఖ్యమంత్రి కేసీఆర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించారని ఆయన తెలిపారు. శనివారం పటాన్ చెరు నియోజకవర్గం కర్దానూర్ లో మంత్రి పట్నం మహేందర్ రెడ్డి రాజేందర్ నగర్ శాసన సభ్యులు ప్రకాష్ గౌడ్ తో కలిసి రంగారెడ్డి జిల్లా రాజేందర్ నగర్ నియోజకవర్గానికి చెందిన 500 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద ప్రజల సొంతింటి కలను ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నెరవేర్చరాని తెలిపారు. జిహెచ్ఎంసి పరిధిలో 12 వేల మంది లబ్దిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేసినట్టు తెలిపారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల ఒక్కో ఇంటి నిర్మాణానికి 8,60,000/ ఖర్చు అయినదని తెలిపారు. కర్దానూర్ లో 2,160 ఇండ్లను నిర్మించగా మొదటి విడతలో రాజేందర్ నగర్ నియోజకవర్గానికి చెందిన 500 మంది లబ్దిదారులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించడం జరిగినదని మంత్రి తెలిపారు. స్థానిక శాసన సభ్యులు మహిపాల్ రెడ్డి కోరినట్లు స్థానిక ప్రజలకు 10 శాతం 54 ఇండ్లను కేటాయిస్తామని తెలిపారు. జిహెచ్ఎంసీ పరిధిలో మంత్రి కేటీఆర్ ఫ్లై ఓవర్లు, బ్రిడ్జిలు, రోడ్లను సుందరంగా తీర్చిదిద్ది అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి కెసిఆర్ దళిత బంధు, బిసి.బంధు, మైనార్టీలకు ఆర్థిక సహాయం, కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్, రైతు బంధు, రైతు భీమా, వంటి సంక్షేమ పథకాల ద్వారా పేద ప్రజలను ఆదుకుంటున్నారని తెలిపారు. ఎవరు కూడా ఇండ్లను అమ్ముకోవద్దని, ఎవరికి కేటాయించిన ఇండ్లలో వారే ఉండాలని సూచించారు. అనంతరం ఇండ్ల పట్టాలను లబ్దిదారులకు మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు స్థానిక శాసన సభ్యులు మహిపాల్ రెడ్డి, అదనపు కలెక్టర్ స్థానిక ప్రజాప్రతినిధులు, లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.





# పండుగ వాతావరణంలో 'డబుల్ ' ఇళ్ల పంపిణీ

- **అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అందిస్తాం**
- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
- **స్థానికులకు 10 శాతం ఇళ్ల కేటాయింపు**

**పటాన్ చెరువిశాలభారతి:** అత్యంత కడు పేదరికంలో నివసిస్తున్న ప్రజల సొంతింటి కలను సాకారం చేసిన మహోన్నత నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూరు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయం ప్రాంగణంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని భారతినగర్, రామచంద్రాపురం, పటాన్ చెరు డివిజన్ల పరిధిలో మొదటి విడుదల ఎంపికైన 500 మంది లబ్ధిదారులకు మంత్రి హరీష్ రావుతో కలిసి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఇళ్ళ పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అత్యంత ఖరీదైన ప్రాంతంలో ఆధునిక వసతులతో గేటెడ్ కమ్యూనిటీలకు దీటుగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించడం జరిగిందని తెలిపారు. పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలో జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో 40 వేలకు పైగా ఇళ్లను నిర్మించినట్టు చెప్పారు. వీటిలో పది శాతం ఇల్లు స్థానికులకే కేటాయించడం జరుగుతుందని తెలిపారు. వివిధ నియోజకవర్గాలకు చెందిన లబ్ధిదారులు పటాన్ చెరు నియోజకవర్గంలో నిర్మించిన ఇళ్లలో నివసించబోతున్నారని, ఈ రోజు నుండి వీరంతా పటాన్ చెరు నియోజకవర్గ ప్రజలని, కంటికి రెప్పలా కాపాడుకుంటామని తెలిపారు. ప్రతి సముదాయంలో అన్ని వసతులు కల్పించేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. ఇళ్ళ సముదాయాల ప్రారంభోత్సవానికి హాజరైన 10 వెలాందుకి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ శరత్, ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.






# శిల్పారామం ఆకట్టుకున్న భరతనాట్య ప్రదర్శన

**శేరిలింగంపల్లివిశాల భారతి :** మాదాపూర్ లోని శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం భరత నాట్యం,కూచిపూడి నృత్యాలు ఎంతగానో అలరించాయి.బెంగళూరుకు చెందిన భరతనాట్య కళాకారిణి కుమారి రజిత కృష్ణ నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. అందులో భాగంగా మహాదేవ సుతం,రామాయణ శబ్దం, ఎవడెయ్ ఓ భామ పదం, కదనాకుతూహల తిల్లాన అంశాలను ప్రదర్శించి మెప్పించారు. మయూరి కూచిపూడి నృత్యాలయ శ్రీదేవి వారి శిష్య బృందం గణేశా పంచరత్న, శరణుసిద్ధి, కూచిపూడి సలాం, వేదములెయ్ నీ నివాసమంతా, ఒకపరి కొకపరి, కృష్ణ శబ్దం, పలుకీ బంగారమయేహ్నా, తిల్లాన తదితర అంశాలను నందిత రాజనాల,పల్లవి, అర్చన,మనస్విని,సహస్ర, ఆశ్రిత,సంయుక్త,విరూప, లౌక్య,దీక్షిత,కార్తీక,ప్రదీక్షలు ప్రదర్శించిన కళారూపాలు వీక్షకులను కనువిందు చేశాయి.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com


# టీఎస్ ఎంబీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఘనత సీఎం కేసీఆర్ దే..

**తెలంగాణ రాష్ట్ర సంచార జాతుల ఎంబీసీ 36 కులాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెస్ నరహరి.**



**హైదరాబాద్,విశాల భారతి :** తెలంగాణ రాష్ట్రంలో సంచార ఎంబీసీ 36 కులాలను ఒకే గొడుగు కిందికి తెచ్చి టీఎస్ ఎంబీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని తెలంగాణ రాష్ట్ర సంచార జాతుల ఎంబీసీ 36 కులాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెస్ నరహరి అన్నారు. సంచార ఎంబీసీ కులాలపై పూర్తి అవగాహనతో ఉన్న ముఖ్యమంత్రి ఉండడం సంతోషంగా ఉందన్నారు. అంతేకాకుండా వెనకబడిపోతున్న సంచార ఎంబీసీ 36 కులాలకు ఉప్పల్ బాగాయత్ లో 10 ఎకరాల స్థలంలో ఆత్మగౌరవ భవన నిర్మాణం కోసం ప్రభుత్వం శంకుస్థాపన చేయడం అదృష్టంగా భావిస్తూ.. 36 కులాల తరపున ముఖ్యమంత్రి కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు .ఈ మేరకు శనివారం తన కార్యాలయం నుండి పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఆత్మగౌరవ భవన నిర్మాణ శంకుస్థాపనకు సంచార ఎంబీసీ 36 కులాల ప్రజలు రావాలని ఉన్న ఆర్థిక సోమత దారి ఖర్చులు లేక ఎంతోమంది రాలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. సంచార జాతులకు సరైన గుర్తింపు లేక ఆదరణకు నోచుకోలేక అట్టడుగున స్థాయిలో ఉన్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను సంచార ఎంబీసీ కులాలకే మొదటి ప్రాధాన్యతగా తెలంగాణ మోస్ట్ బ్యాక్వర్డ్ క్లాస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సంచార ఎంబీసీ కులాలకు నియోజకవర్గంలో ఒక్కరు, ఇద్దరు, ఐదుగురికి మాత్రమే బిసి లక్ష రూపాయల స్కీము ప్రయోజనం కలిగే విధంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర కులాల కులవృత్తి తో పోటి పడే పరిస్థితి సంచార జాతులకు లేదనే విషయాన్ని గ్రహించాలన్నారు. ఎంబీసీ కులంలోని సంచార జాతుల జనాభా అతి తక్కువ ఉందని ఎంబీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా అప్లై చేసుకున్న సంచార 36 కులాల అర్హులందరికీ లక్ష రూపాయల స్కీంను వర్తింపచేయాలని కోరారు. అంతేకాకుండా కార్పొరేషన్, ఫెడరేషన్ లో ఉన్న ఇతర కులాలను ఎంబీసీ 36 కులాల్లో చేర్చొద్దని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆర్థికంగా అభివృద్ధి చెందిన ఇతర కులాలకు ఎంబీసీ చైర్మన్ పదవి ఇవ్వడంతో ఎంబీసీ 36 సంచార జాతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకొని ఎంబీసీ 36 కులాలకే చైర్మన్ పదవి ఇవ్వాలని కోరారు.



# ఎన్ఎంఆర్ యువసేనలో చేరిన పెద్ద కంజర్ల యువకులు

**ఆహ్వానించిన నీలం మధు ముదిరాజ్**

**పటాన్ చెరువిశాలభారతి :** పటాన్ చెరు మండలం పెద్దకంజర్ల గ్రామానికి చెందిన యువకులు భారీ సంఖ్యలో ఎన్ఎంఆర్ యువసేనలో చేరారు. నీలం మధు ముదిరాజ్ వారికి కండువాలు వేసి యువసేనలోకి ఆహ్వానించారు. అందరూ కలిసి నీలం మధు ముదిరాజ్ వెంటే ఉంటామని ఏకగ్రీవతీర్మానం చేశారు. రాబోయే ఎన్నికల్లో బీసీ, సబ్బండ వర్గాల నేత నీలం మధు ముదిరాజ్ ను గెలిపించి అసెంబ్లీకి పంపుతామని అన్నారు. నీలం మధుకు నియోజకవర్గంలోని అన్ని వర్గాలు మద్దతుగా నిలుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మన్నే గంగయ్య, రుక్మయ్య, పి.విగ్నేష్, బాల్ రాజ్, లక్ష్మి నారాయణ, రాములు, జీ. మల్లేష్, లక్ష్మణ్, సతీష్, లక్ష్మణ్, నిరంజన్, భాస్కర్, బలరం, ముత్యాలు, గణేష్, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్ ప్రభుత్వంలో మొదలు మోసపోయినోల్లే దళితులు

- **దళితుల ఓట్లు అడిగే హక్కు బిఆర్ఎస్ కు లేదు.**
- **షాద్ నగర్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ కన్వీనర్ ఎర్రోళ్ల జగన్**



**షాద్ నగర్విశాలభారతి:** కేసీఆర్ తన మాయమాటలతో దళితులను నమ్మించి మోసం చేసాడని, కేసీఆర్ ప్రభుత్వంలో మొదలు మోసపోయినోల్లే దళితులని షాద్ నగర్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ కన్వీనర్ ఎర్రోళ్ల జగన్ అన్నారు. షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలోని నందిగామ మండలం చేగూరు, ఈదులపల్లి గ్రామాలలో నందిగామ మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఉమ్మెంత్యాల అంతయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ గ్రామకమిటీలను ఎన్నుకున్నారు. దీనికి ముఖ్యఅథిదిగా షాద్ నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కన్వీనర్ ఎర్రోళ్ల జగన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ దళితులకు మూడెకరాల భూమి ఇవ్వడంతో పాటు దళితున్ని సీఎం చేస్తానని చెప్పి కేసీఆర్ మోసం చేశాడన్నారు. కాంగ్రెస్ కు దళితులకు మధ్య చెక్కుచెదరని సంబంధం ఉందని, ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు బ్రతకడానికి భూమి, బోర్ మోటార్లు, బావులు తవ్వించడం, సబ్సిడీలు ఇవ్వడం, ఇలా ఎన్నో పథకాలు ఇచ్చి దళితులను ఆదుకుందన్నారు. అందుకే మళ్ళీ మనమందరం కాంగ్రెస్ ను, అలాగే షాద్ నగర్ లో వీర్లపల్లి శంకర్ అన్నను గెలిపించుకోవాలన్నారు. చేగూరు గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీను, వర్కింగ్ ప్రెసిడెంట్ గా రమేష్, ఉపాధ్యక్షులుగా నరసింహ, ప్రధానకార్యదర్శిగా కృష్ణ, కార్యదర్శులుగా సుధాకర్, రమేష్, మల్లేష్, శేఖర్, అర్జున్, పవన్, పకీరయ్య, ప్రవీణ్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంకాల శ్రీశైలం, ఆవులశివ, మల్ రెడ్డి, మర్రి రెడ్డి, కనుకూరి రాజశేఖర్, మంగలి మహేష్, సుధాకర్, బాలరాజ్, సురేష్, కుమ్మరియాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# "లింబో" సినిమా షూటింగ్ ప్రారంభం

**హైదరాబాద్,విశాల భారతి:** ఎస్.ఎస్.వి.క్రియేషన్స్ సమర్పించు లేడీ ఓరియేంటెడ్ సందేశాత్మక చిత్రం "లింబో" సినిమా షూటింగ్ శుక్ర, శనివారం నెల్లూరు నగరంలోని శోదన్ నగర్, కొండాయపాలెం పరిసర ప్రాంతాల్లో షూటింగ్ జరిగింది. ఈ సినిమా కి శ్రీరామరాజు చారిటబుల్ ట్రస్టు చైర్మన్ శ్రీరామరాజు, డాక్టర్ కె.ఎ.డౌనీ క్లాప్ కొట్టగా, ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ప్రెసిడెంట్ సుప్రవీణ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ఇందులో నటీనటులు మురళీమోహన్ రాజు, రూప రెడ్డి, కోసూరు రత్నం, సుబ్బారెడ్డి, కృష్ణ, రాజా రెడ్డి, సుఫియా పర్వేజ్, శ్రీధర్ తదితరులు నటించారు. సాంకేతిక నిపుణులుగా వడ్డె వెంకటేష్ (కెమెరా మెన్), సుధాకర్ (మేకప్), కోడూరు శైలజ (నిర్మాత), కె.మురళీమోహన్ రాజు ఈసినిమాకి దర్శకుడు గా వ్యవహరించారు.

# ఆలయ నిర్మాణంలో భాగస్వామ్యం అదృష్టంగా భావిస్తున్నాను

- **టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్.**
- **ఆలయ నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం.**




**షాద్ నగర్,విశాలభారతి:** ఆలయ నిర్మాణంలో పాలుపంచుకునే అవకాశం దక్కడం అదృష్టంగా భావిస్తున్నానని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలం పాపిరెడ్డిగూడ గ్రామపంచాయతీ పరిధిలోని అవాజ్ మియా పడకల్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయస్వామి ఆలయానికి భూమి పూజ నిర్వహించారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్న శంకర్ ఆలయ నిర్మాణానికి తనవంతుగా ఒక లక్ష నూట పదహారు రూపాయల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంత చక్కటి దైవిక కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. మనిషి మనుగడ సాధించాలంటే ప్రతి ఒక్కరూ దైవచింతన, ఆధ్యాత్మిక భావన కలిగి ఉండాలని అన్నారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాదయ్య యాదవ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేష్, నాయకులు శ్రీధర్ రెడ్డి, నారాయణ, బిక్షపతి, నర్సింహా ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో హోంగార్డ్స్ సమస్యలు పరిష్కరించండి

**మంత్రి హరీష్ రావును కలిసిన హోంగార్డ్స్ జేఏసీ ప్రతినిధులు.**

హైదరాబాద్,విశాల భారతి: రాష్ట్రంలో నెలకొన్న హోంగార్డుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర హోంగార్డ్స్ జేఏసీ డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం హైదరాబాదులోని మినిస్టర్ క్వార్టర్స్ లో మంత్రి హరీష్ రావు ను జేఏసీ చైర్మన్ సకినాల నారాయణ, ప్రధాన కార్యదర్శి పాకాల రాజశేఖర్ తదితరులు కలిసి హోంగార్డ్ సమస్యల పై వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 24 గంటలు విధులు నిర్వహిస్తూ ప్రతి పండుగలకు సేవలు అందిస్తున్న హోంగార్డ్స్ ను పర్మినెంట్ చేయాలని కోరారు. చనిపోయిన హోంగార్డ్స్ కుటుంబాల్లో ఉద్యోగం ఇవ్వాలని అందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కారుణ్య నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. విధులు నిర్వహిస్తున్న హోంగార్డ్స్ ను అన్యాయంగా విధుల నుండి తొలగించారని కోర్టు ద్వారా వచ్చిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలన్నారు. అంతేకాకుండా రిటైర్మెంట్ అయిన హోంగార్డ్స్ కు గుడ్ విల్ సర్వీస్ కింద పది లక్షలతో పాటు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయాలని, రిటైర్మెంట్ వయసు 65 సంవత్సరాలకు పెంచాలని కోరారు. గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పబ్లిక్ మీటింగ్ తో పాటు అసెంబ్లీలో 8సార్లు హోంగార్డ్స్ ను పర్మినెంట్ చేస్తా అని చెప్పారని హామీ మేరకు పర్మినెంట్ చేయాలని కోరారు. లేనిపక్షంలో సెప్టెంబర్ 16న ఇందిరాపార్క్ ధర్నా చౌక్ లో శాంతియుత దీక్ష చేస్తామన్నారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com



జన్మదినంలో భాగంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించి, రక్తదానం చేస్తున్న కార్యకర్తలు.



విద్యార్థులకు పుస్తకాలు,పండ్లను పంపిణీ చేస్తున్న గ్రేటర్ అధ్యక్షుడు రాజలింగం, మాధవరెడ్డి.

# జనసేన ఆశయాలు, సిద్ధాంతాలు సామాన్యుడి చెంతకు చేర్చాలి

- **శేరిలింగంపల్లి లో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు**
- **వేడుకల్లో భాగంగా మెగా రక్తదాన శిబిరం**
- **విద్యార్థులకు పుస్తకాలు, పండ్లను పంచిపెట్టిన శేరిలింగంపల్లి అధ్యక్షుడు మాధవరెడ్డి**
- **వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న జనసేన గ్రేటర్ అధ్యక్షుడు రాధారం రాజలింగం**


జన్మదినంలో భాగంగా కేక్ కట్ చేస్తున్న జనసేన అభిమానులు, నాయకులు, కార్యకర్తలు.


పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా మొక్కలు నాటుతున్న నియోజకవర్గ అధ్యక్షుడు మాధవరెడ్డి.

**శేరిలింగంపల్లి విశాల భారతి:** జనసేన జనసేన పార్టీ సిద్ధాంతాలను,ఆశయాలను, సామాన్య ప్రజల చెంతకు చేర్చడమే పవన్ కళ్యాణ్ కు మనం ఇచ్చే నిజమైన బహుమానమని గ్రేటర్ హైదరాబాద్ జనసేన పార్టీ అధ్యక్షుడు రాదారం రాజలింగం అన్నారు.శనివారం జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం అధ్యక్షుడు డాక్టర్ మాధవరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో జనసేన గ్రేటర్ అధ్యక్షుడు రాజారం రాజలింగం ముఖ్య అతిథిగా పాల్గొని పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు పవన్ కళ్యాణ్ ఆరాధ్య దైవం జగన్మాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షుడు డాక్టర్ మాధవరెడ్డి మాట్లాడుతూ.. జనసేనని పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను అశేష అభిమానులు,విద్యార్థులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు, సామాన్య ప్రజల సమక్షంలో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.ఆయన జన్మదినం రోజు మనకు పండుగ లాంటిదన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అనే నానుడిని విశ్వ రాజకీయాల్లోకి వచ్చారన్నారు. కులాంతర మత విద్వేషాలు లేని సమాజ నిర్మాణం కోసం అహోరాత్రులు ఆయన కృషి చేస్తున్నారన్నారు ఆయన ఆశయాలకు తగ్గట్లుగా అభిమానులు జనసేన కార్యకర్తలు పనిచేయాలన్నారు ఇందులో భాగంగానే రానున్న రోజుల్లో మార్పు కోసం జనసేన పేరుతో శేరిలింగంపల్లి నియోజక వర్గం అంతా పాదయాత్ర చేయడానికి మీలో ఒకడిగా మీ ఇంటివాడిగా ఆయన భావజాలాన్ని విస్తృతంగా ప్రజల్లో తీసుకెళ్లేందుకు త్వరలో ప్రజలకు ఇంటింటికి వెళ్లి కలుస్తానన్నారు.మీరంతా పెద్ద మనసుతో ఆశీర్వదించి మీలో ఒకడిని మార్పు కోసం పనిచేసే సైనికుడిగా ప్రజలతో ఉంటూ ప్రజల కోసం పనిచేసే ప్రజాసేవకుడిగా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. జనసేన నాయకులు రవి,హనుమంతు నాయక్,హరి నాయక్,బి. అరుణ్ కుమార్,మల్లేష్ ముదిరాజ్ ,శ్రవణ్,కుమార్, ప్రవీణ్,శ్రీకాంత్,మహాలక్ష్మి, శ్రీలక్ష్మి,రమేష్ పాల్గొన్నారు.



# ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

**శేరిలింగంపల్లివిశాల భారతి :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర రెడ్డి 14వ వర్ధంతిని పురస్కరించుకొని మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు సురేష్ నాయక్ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా టీపీసీసీ జనరల్ సెక్రటరీ జేరిపేటి జైపాల్ ముఖ్యఅతిథిగా హాజరై వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కారిక్రమంలో రఘునందన్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు మారెళ్ల శ్రీనివాస్,అయాజ్ ఖాన్, జహంగీర్,అజీముద్దీన్, హరికిషన్,కుమార్,యువజన కాంగ్రెస్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ మొహసిన్,సేవాదళ్ చీఫ్ గోల్కొండ శేఖర్, తదితరులు పాల్గొన్నారు



# అద్భుతమైన పనితీరుతోనే ఆర్టీసీకి అధిక లాభాలు

**మేడిపల్లి,విశాలభారతి:** ప్రయాణికులకు విశిష్ట సేవలను అందించినప్పుడే అధిక లాభాలు వస్తాయని ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కే కవిత తెలిపారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో రాఖీ పౌర్ణమి సందర్భంగా రోజు రావాల్సిన ఆదాయం కన్నా రూ. 6 లక్షలు ఎక్కువ రావటంతో డిపో ఉద్యోగులతో కలిసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులను పేరు పేరున శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ పండుగ రోజున ఆడపడుచులు రాఖీలు కట్టేందుకు వెళ్తున్న సమయంలో ఆర్టీసీ ఉద్యోగులు ఉద్యోగ నిర్వహణతో పాటు సేవా గుణాన్ని చాటి చెప్పారని తెలిపారు. దీంతో ప్రయాణికులు ఆర్టీసీ బస్సులను ఆశ్రయించడంతో ఎక్కువ లాభాలు వచ్చాయన్నారు. తెలంగాణ ఆర్టీసీ లో రాఖీ పౌర్ణమి పండుగ రోజున రూ. 22.65 కోట్ల ఆదాయం రావడంతో ఎండి సజ్జనారు ఆర్టీసీ ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంపిణీ చేయాలని సూచించినట్లు తెలిపారు. ఉద్యోగుల అద్భుతమైన పనితీరుతోనే అత్యధిక లాభాలను సాధించినట్లు ఆమె తెలిపారు మరింత కష్టపడి సంస్థను నష్టాల నుండి లాభాల బాటలోకి తీసుకు వచ్చేందుకు నిరంతరం కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) అనంద్ రావు, డిప్యూటీ సూపరిండెంట్ (పర్సనల్) సత్యన్, సూపరిండెంట్ (ఫైనాన్స్) అశోక్ కుమార్, డ్రైవర్ కండక్టర్లు, మెకానిక్ లు తదితరులు పాల్గొన్నారు.

# సంధ్యా టెక్నో 1లో పెట్టుబడులు పెట్టి

# మేము తీవ్రంగా నష్టపోయాం

**-మలికిరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి**





**మొదటిపేజీతరువాయి**

అందుకు సంబంధించిన ప్రతినిధులు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తమపై వచ్చిన ఆరోపణలను వారు తీవ్రంగా ఖండించారు. 2021లో సంధ్యా టెక్నో 1లో పెట్టుబడులు పెట్టామని, మేము డెవలపర్స్ కాదని, భారీగా డబ్బులు చెల్లించినా నేటికి నిర్మాణం పూర్తి చేయకుండా, మాకు ఆక్యుపెన్సీ ఇవ్వకుండా ఎస్ హెచ్ పీఎల్ సంస్థ ఇన్నాళ్లు కాలయాపన చేస్తూ వచ్చింది అని తెలిపారు. డబ్బులు చెల్లించి ఏళ్లు గడుస్తున్నా ఆక్యుపెన్సీ ఇస్తామని చెప్పి ఇవ్వకుండా ఆలస్యం చేయడంతో మేమే ముందుకు వచ్చి నిర్మాణ పనులు చేపట్టాము అని చెప్పారు. సంధ్యా టెక్నో వన్ లో మొత్తం 130 మంది పెట్టుబడులు పెట్టగా ప్రస్తుతం 84 మంది ముందుకు వచ్చి పనులు చేయించుకుంటున్నామని, ఇప్పటి వరకు దాదాపు 75శాతం పనులు పూర్తి చేసినట్లు తెలిపారు.

ఎస్ హెచ్ పీఎల్ ప్రతినిధులు కనీస ప్రమాణాలు కూడా పాటించకుండా నిర్మాణాలు చేపట్టి మధ్యలోనే నిలిపివేశారని, ఓ ప్రైవేట్ కంపెనీకి డెవలప్మెంట్ ఇచ్చారని,ఇందులో మాకు సంబంధం లేదని వెల్లడించారు. 84 మందిమి కలిసి అభివృద్ధి చేసుకునే క్రమంలో ఎవరెవరో వచ్చి ఈ ఫ్లోర్ మాది, ఆ ఫ్లోర్ మాది అంటూ తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని,ఎవరు అసలు,ఎవరు నకిలీ వారో తెలియక సంధ్యా టెక్నో వద్ద ఉన్న సెక్యూరిటీ సిబ్బంది ప్రశ్నిస్తే విష్ణు వర్ధన్ రెడ్డి తమను రానివ్వడం లేదంటూ ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టి నష్ట పోలేమని,తాము కొన్న ఫ్లోర్ లలో తాము అభివృద్ధి చేస్కుంటున్నామని, జీహెచ్ఎంసీ నిబంధనల మేరకు పనులు చేశామని తెలిపారు. సంధ్యా టెక్నో 1లో పెట్టుబడులు పెట్టిన బాధితులు హరీష్ నాయిని, నిరంజన్, వెంకట్ రెడ్డి, మనోజ్, కృష్ణంరాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.



# కార్యకర్తల మధ్య నందికంటి శ్రీధర్ జన్మదినం

**మేడ్చల్, విశాలభారతి:** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందికంటి శ్రీధర్ జన్మదిన వేడుకలను అల్వాల్ లోని నివాసంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా వచ్చిన కార్యకర్తలు కలిసి శాలువలతో సత్కరించారు. తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి,మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వలందాస్ మురళి గౌడ్,మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాజబోయిన శ్రీనివాస్ యాదవ్,మున్సిపల్ కాంగ్రెస్ ఓబీసీ సెల్, కిసాన్ సెల్,మైనార్టీ సెల్,అధ్యక్షులు పెండం లక్ష్మినారాయణ,పిన్నింటి ధర్మా రెడ్డి,మహమ్మద్ జాఫర్,మున్సిపల్ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ చిర్రబోయిన రామచందర్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.